వివిధ జంతువులలో రవాణా వ్యవస్థలు

1. బహుకణ జీవులైన_____, _____లో రక్తనాళాలు లేవు.
2. మెగాస్కోలెక్స్‌లో హృదయాలు_____ను _____ను కలుపుతాయి.
3. మెగాస్కోలెక్స్‌లో రక్తం కాకుండా_____కూడా పదార్థాలను రవాణా చేస్తుంది.
4. బొద్దింక హృదయం మొదటి గది నుంచి _____ బయలుదేరుతుంది.
5. బొద్దింక శిరోకోటరానికి_____నుంచి రక్తం వస్తుంది.
6. ఊపిరితిత్తులకు రక్తాన్ని సరఫరా చేసే హృదయాన్ని _____అంటారు.
7. ఏక ప్రసరణ రక్త ప్రసరణ వ్యవస్థ_____లో కనిపిస్తుంది.
8. నత్త, పీతలో రక్తం_____రంగులో ఉంటుంది.
9. శోషరసం_____వ్యవస్థకి చెందుతుంది.
10. ఎర్రరక్తకణాలు లేని జీవి_____.
11. బొద్దింకలో రక్తాన్ని హృదయంలోకి పంపడానికి సహాయపడే కండరాలు_____.
12. ఉభయ జీవులలో మహాసిరలు కలిసి_____ను ఏర్పాటు చేస్తాయి.
13. రక్త కోటరాలు గల జంతువు_____.
14. బొద్దింక హృదయంలోని గదుల సంఖ్య_____.
15. కణం సజీవంగా ఉండటానికి ఆహారపదార్థాల తోపాటు పెరగటానికి _____ అవసరం.
16. ఏక కణజీవులలో పదార్థాల రవాణా_____ద్వారా జరుగుతుంది.
17. రక్త రవాణా వ్యవస్థలో_____పంపు చేసే సాధనం.
18. వానపాములో హిమోగ్లోబిన్ రక్తంలోని_____ ద్రవంలో ఉంటుంది.
19. కప్ప హృదయంలో కర్ణికలకు వెనుకగా_____ ఉంటుంది.
20. సరీసృపాల హృదయంలో _____అసంపూర్ణంగా విభజన చెందిన గది.
21. పరిణామంలో పదార్థాల రవాణా కోసం, ప్రత్యేక ద్రవాలు_____, _____ఏర్పడ్డాయి.
22. బొద్దింకలో హృదయం_____కోటరంలో ఉంటుంది.
23. చేపలలో రక్తం హృదయంలోని _____ నుంచి మొప్పలకు చేరుతుంది.
24. కప్ప హృదయంలో పక్కపక్కనే ఉండే గదులు _____.
25. మానవునిలో మహాధమని_____ అన్ని భాగాలకు సరఫరా చేస్తుంది.
26. కప్ప హృదయంలో జఠరికకు ముందు ఉండే గదులు _____.
27. పక్షులు, క్షీరదాలలో_____ఆమ్లజనీకరణం కోసం ఊపిరితిత్తులకు చేరుతుంది.
28. కప్ప కుడి కర్ణికలోకి_____రక్తం చేరుతుంది.
29. కప్ప ఎడమ కర్ణికలోకి_____రక్తం చేరుతుంది.

30. ద్వివలయ రక్త ప్రసరణ వ్యవస్థ _____ లో కనిపిస్తుంది.
31. బంధిత రక్త ప్రసరణ వ్యవస్థలో రక్తం_____ ప్రవహిస్తుంది.
32. చేపలలో హృదయం రక్తాన్ని మొప్పలకు చేరవేస్తే.. క్షీరదాలు, పక్షులు, సరీసృపాల్లో హృదయం రక్తాన్ని _____ కు చేరవేస్తుంది.
33. బొద్దింక రక్తం_____ రంగులో ఉంటుంది.
34. శరీరంలో ఒక చోట ఉత్పత్తి అయి వేరొక చోటకు తీసుకుపోయేవి_____.
35. సిరాసరిణి_____కు సంబంధించింది.
36. స్వేచ్ఛాయుత రక్త ప్రసరణ వ్యవస్థకు ఉదాహరణ _____.
37. వానపాములో రక్తాన్ని సేకరించేవి_____.
38. వానపాములో రక్తాన్ని సరఫరా చేసేవి_____.
39. వానపాములో ఉదర రక్త నాళం_____కు దిగువ ఉంటుంది.
40. చేప హృదయంలోని గదుల సంఖ్య_____.
41. కప్ప హృదయంలోని గదుల సంఖ్య_____.
42. అసంపూర్ణంగా విభజన చెందిన జఠరిక గల జంతువు_____.
43. మెగాస్కోలెక్స్‌లో హృదయాల సంఖ్య_____.
44. హార్మోన్లను స్రవించే గ్రంధులు_____.
45. వానపాములో ముఖ్య సిరగా పనిచేసే రక్త నాళం _____.
46. వానపాములో ముఖ్య ధమనిగా పని చేసే రక్త నాళం _____.
47. జల శ్వాస హృదయం_____లో ఉంటుంది.
48. బొద్దింకలో పక్షాకార కండరాలు _____ఆకారంలో ఉంటాయి.
49. వానపాము శాస్త్రీయ నామం_____.
50. పక్షులు, క్షీరదాలలో హృదయగదుల సంఖ్య _____.

జవాబులు

1. కీటకాలు, మొలస్కాల; 2. పృష్ట రక్త నాళాలు, ఉదర రక్త నాళాలు; 3. శరీర కుహర ద్రవం; 4. మహాధమని; 5. హృదయం మొదటి గది;6. పుపుస హృదయం; 7. చేపలు; 8. నీలి; 9. రవాణా వ్యవస్థ; 10. వానపాము; 11. పక్షాకార కండరాలు; 12. సిరాసరిణి; 13. బొద్దింక /సీతాకోకచిలుక/కీటకాలు; 14. 13; 15. నీరు, ఆక్సిజన్; 16. విసరణ, జీవపదార్థాల కదలిక; 17. హృదయం; 18. ప్లాస్మా; 19. జఠరిక; 20. జఠరిక; 21. రక్తం, శోషరసం; 22. హృదయావరణ; 23. జఠరిక; 24. కర్ణికలు; 25. ఆమ్లజని సహిత రక్తాన్ని; 26. కర్ణికలు; 27. రక్తం; 28. ఆమ్లజని రహిత; 29. ఆమ్లజని సహిత; 30. ఉభయచర జీవులు, సరీసృపాలు, క్షీరదాలు; 31. రక్తనాళాలలో; 32.

ఊపిరితిత్తులు, శరీరభాగాలకు; 33. తెలుపు; 34. హార్మోన్లు; 35. హృదయం; 36. కీటకాలు/బొద్దింక/సీతాకోకచిలుక; 37. పృష్ట రక్తనాళం; 38. ఉదర రక్త నాళం; 39. ఆహారనాళం; 40. 2; 41. 3; 42. తొండ (సరీసృపాలు); 43. 8జతలు; 44. వినాళ గ్రంధులు; 45. పృష్ట రక్తనాళం; 46. ఉదర రక్తనాళం; 47. చేపల; 48. విసనకర్ర; 49. మెగాస్కోలెక్స్; 50. 4.